# అయ్యో పాపం... ★

రచన :
"గోవర్ధన్"

తెల్లవారింది!

సూర్యుడు ఉదయించాడు. అప్పుడి వరకు ఆయన కాంతి నగరమంతా వ్యాపించలేదు. అది అసలే వర్షాకాలం కాబట్టి అప్పుడికే ఓ జల్లు కురిసింది. ఆ జల్లుకే ఆ రోడ్లు అన్ని పదును అయి, గుంటల్లో నీరు నిలిచింది. ఆ లేత భాస్కరుని కిరణాలు తీవ్రరూపం దాల్చక, వాతావరణంలో ఇంకా మార్పు జరుగక, వాతావరణమంతా చల్లగా వుంది.

రోడ్లమీద బస్సులు, కార్లు ఆటోలు కర వేగంగా సాగిపోతున్నాయి. ఆ రొద అతని చెవుల్లో గింగురు మంటుంటె, అతని నిద్రకు ఆటంకం కలుగుతున్నా, కళ్ళు మంటలు పుట్టుతున్నాయన్న బాధతో, ఆ చల్లని గాలికి వణుకుతూ, చిరిగిన గుడ్డల్ని ఒంటినిండా సర్దుకుని, అలాగే మత్తుగా పడుకున్నాడు.

సమయం 9 కావస్తుంది.

ఇంతలో అక్కడికి ఓ వ్యక్తి వచ్చాడు. అక్కడ పడుకున్న వ్యక్తిని చూసి, ఒక్క నిముషం మౌనంగా నిలబడి, అతన్ని పరిశీలనగా చూసి "ఈ బిచ్చగాడికి ఎక్కడా ఫుట్‌పాత్ దొరుకలేదా! నా షాప్ ముందే పడుకోవాలా!" అనుకుని-

"ఏయ్ ముసలోడా! లే! లే!" అంటు అరిచాడు.

"బాబుగారు! ఏంటి!" అంటు ఆ బిచ్చగాడు లేచాడు.

"లే! లే! షాప్ విప్పాలి!" అన్నాడు విసుగ్గా.

ఆ బిచ్చగాడు బదులు పలుకకుండానే ఆవలింతలు తీస్తూ, మెల్లగా లేచి అతని గుడ్డలు సంకన పెట్టుకొని, చేతికర్ర చేత పట్టుకొని అడుగు ముందుకు వేసాడు.

గడిచిన రాత్రి అతనికి అన్నం దొరుకక ఒంట్లో నీరసంగా వుంది. వెంట్రుకలు పీచులా లేచి పోతున్నాయి, చర్మం ముడుతలు పట్టింది. కళ్ళు గుంటల్లోకి పోయాయి. అతని శరీర పరిస్థితి అదోలావుంది.

రాత్రిలో అన్నం లేక కడుపు మండిపోతుంది. జన సందడి ఇంకా మొదలు కాలేదు. అంత ప్రొద్దున ఇళ్ళకోకిపోతే సద్ది అన్నం దొరుకుతుందన్న నమ్మకం ఆయనుకు లేదు. ఏలాగైనా కడుపు నింపుకోవాలని, రోడ్డుమీద నడకసాగించాడు. అప్పుడికే అతని సహచరులందరూ కంచాలు ముందు పెట్టుకొని, రోడ్ల ఇరుప్రక్కల కూర్చొని "బాబు!...బాబు!" అంటు చిళ్ళర పైసలను ప్రమోగిస్తున్నారు.

వారందరి చూసేసరికి అతనికి ఏమి తోచక, సంచిలోవున్న కంచం బయటకు తీసుకుని, ఆ క్యూలో అతను ఒక్క సభ్యునిగా కూర్చున్నాడు.

మిట్టమధ్యాహ్న మవుతుంది. ఎండ త్రీవరూపం దాల్చుతుంది. రోడ్డంతా వేడిఅయింది. ఆ వేడికి అతని ఒళ్ళంతా మండి పోతుంది. ఒళ్ళంతా చెమట పట్టింది. అతను అక్కడ కూర్చుండి అప్పుడికి ఆరుగంటలు గడిచింది. అతనికి కంచంలో నయాపైస పడలేదు. ఆ రోజంతా అలాగే గడిచేలా వుంది. ఇక లాభం లేదనుకొని- అక్కడనుండి బయలుదేరాను.

ఓ హోటల్ ముందు నిలబడినాడు. ఆ హోటల్‌లో నుండి ఓ కుర్రాడు బయటకు వచ్చాడు. బయట ఓ అమ్మాయి నిలబడి వుంది. ఆ అమ్మాయిని చూస్తూ, ఆ అబ్బాయి షర్టు జేబులో వున్న ఒక రుపాయి తీసి, ఆ బిచ్చగాని కంచంలో వేసి, ఆ అమ్మాయి ముందు ఒక ఫోజు పెట్టి, ఇంచక్కాగా (కాఫ్ సవరించుకుంటు) అడుగు ముందుకు వేసాడు.

ఒక్క రుపాయా! అబ్బో అతను ఎంత ధానకర్ణుడో!...సమాజంలో నూటికి ఒక్కడు ఇలాంటి వాడు వుంటె చాలు. మాలాంటి బిచ్చగాళ్ళ బ్రతుకులు కాస్త మెరుగు పడుతాయి. అతని కడుపు చల్లగా వుండాలి అని-మనస్సులో దీవించాడు.

అప్పడి వరకే మండిపోతున్న అతని కడుపును తక్షణమే చల్లబర్చుకోవాలని, ఆ రూపాయిని ఆ కంచంలో అలాగే వుంచుకొని, ఆ హోటల్లోకి ప్రవేశించాడు.

ఆ హోటల్ జనంతో కిటకిటలాడి పోతుంది.


కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

విడి ప్రతి ... 50 పైసలు

సంవత్సర చందా ... రూ. 11-00

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారలుగా చేరండి.

అన్ని హెగ్గిన్‌బాథమ్స బుక్‌స్టాల్సులో దొరుకును.

* కథాంజలి *

నెం. 10, మురుగేశ మొదలి వీధి,

మదరాసు - 600 001.


ఆ బిచ్చగాడు బాయ్‌ను రెండు, మూడు సార్లు పిలిచాడు. ఆ బిచ్చగాని మాటను ఆ అబ్బాయి వినుపించుకో లేదు.

ఆ బిచ్ఛగాడు నిట్టూర్చుతూ, మౌనంగా ఆ కుర్చీలో వాలిపోయాడు.

కొద్దిసేపటికి అక్కడకు బాయ్ వచ్చి "ఏమి కావాలి?" అన్నాడు.

"ఒక దోస" అన్నాడు.

ఓ ఐదు నిముషాల తరువాత బాయ్ దోసతో సహా వచ్చాడు.

ఆ దోస ఆ బిచ్చగాని ముందు వుంచి, ఆ బాయ్ విసుగ్గ పోయాడు.

కొద్ధిసేపటికి అతను దోస తినడం పూర్తి చేసి, పెదవులు ఒత్తుకుంటు కౌంటర్ దగ్గరకు వచ్చాడు.

బాయ్ బిల్లు చెప్పగానే, కౌంటర్‌కు అతను ఒక్క రుపాయి అందించాడు. కౌంటర్ నోటు తీసుకొని మడతలు విప్పి "ఒరేయి! ముసలోడా! ఈ చిరిగిన నోటు ఇస్తావా? మంచి నోటువ్వు?" అన్నాడు.

బాబు!

"మరో నోటు లేదు"

"ఒరే బాబు! ఈ ముసలోన్ని నాలుగు బాది పిండి రుబ్బించండి? మరోసారి మన హోటల్‌కు రాకుండా వుంటాడు" అన్నాడు కౌంటర్.

"బాబుగారు! నా కాశక్తి లేదు!" అని-బ్రతిమిలాడాడు.

అదేమీ వినుపించుకోకుండానే, బాయ్ నాలుగు బాది లోపలకు తీసుకెల్లాడు-అప్పుడు ఆ బిచ్చగాని "అయ్యో పాపం! అనేవారు ఎవరూ లేదు!"